# 2. బాలలం

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



## ప్రశ్నలకు జవాబులు చెప్పండి

- పై బొమ్మలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
- ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?
- మీరు ఎవరెవరితో ఆటలు ఆడుకుంటారు?



## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

బాలలం బాలలం
చిన్ని చిన్ని బాలలం
చిట్టి చిట్టి పాపలం ॥బాలలం॥

నీతి మార్గమున నడిచే
జాతి గౌరవము నిలిపే
భావి నేతలం, నవ
భారత నిర్మాతలం ॥బాలలం॥

ఆటలందు పాటలందు
మేటితనం చూపుతాం
చదువులందు సాములందు
చతురులమై మెలగుతాం ॥బాలలం॥

మమత కలిగి సమత కలిగి
మంచితనపు కలిమి కలిగి
శాంతి కలిగి కాంతి కలిగి
సాగిపోవు బాలలం ॥బాలలం॥

*– వేముగంటి నరసింహాచార్యుల*
*వారి*
*'బాలగేయాలు'*
*నుండి సేకరణ*







SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

ఆ) ఈ గేయంలో ఎవరి గురించి ఉంది?

ఇ) మీరు కూడా బాలలే కదా! మీకు ఏమంటే ఇష్టం?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది పదాలలో సరైన పదాన్ని గుర్తించండి.

బలలం - బాలలం

పట - పాట

"బలలం", "పట" అనేవి సరైన పదాలు కావు.

"బాలలం" "పాట" అనేవి సరైన పదాలు.

ఈ పదాలలో మొదటి అక్షరానికి 'ా' (దీర్ఘం) గుణింతపు గుర్తును చేర్చడంవల్ల అర్థవంతమైన పదం ఏర్పడింది.

గుణింతపు గుర్తులున్న పదాలను "గుణింత పదాలు" అంటారు.

ఆ) కింది పట్టికలో గళ్ళలోని అక్షరాలను చదువండి. వీటిని అచ్చులు అంటారు. అచ్చుల కింది గళ్ళలో వాటి గుర్తులు ఉన్నవి. వాటిని ఎలా పలుకాలో చెప్పండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |

| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|
| ె | ే | ై | ొ | ో | ౌ |

SCERT TELANGANA

ఇ) కింది పట్టికలోని గుణింత పదాలను చదువండి. ఏయే గుణింతాక్షరాలకు పదాలు లేవో చెప్పండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తలకట్టు | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| దీర్ఘం | ా | కాయ | గాలం | చాయ | జామ | తటాకం | డాబా | తాత | దారం | నావ |
| గుడి | ి | కిటికి | గిలక | చివర | జింక | ఒకటి | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| గుడిదీర్ఘం | ీ | కీటకం | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| కొమ్ము | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తుంగ | దుంప | నుదురు |
| కొమ్ముదీర్ఘం | ూ | కూత | గూడు | చూరు | జూలు | టూరు | గూడూరు | తూము | దూడ | నూరు |
| ఎత్వం | ె | కెంపు | గెలుపు | పంచె | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏత్వందీర్ఘం | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేరా | తేలు | దేవుడు | నేల |
| ఐత్వం | ై | కైక | గైడు | చైనా | జైలు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒత్వం | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొండ | దొర | నొసలు |
| ఓత్వందీర్ఘం | ో | కోట | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔత్వం | ౌ | కౌలు | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌకరు |
| సున్న (అనుస్వారం) | ం | కంప | గంప | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దండ | నంది |

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22




## పదాలు


| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాప | బాజా | మామ | యాగం | రామ | లాభం | వాన | శాపం | సాయం | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లింగం | వింత | శిరం | సిరి | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | ఓయీ | రీలు | లీటరు | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునగ | యువత | రుచి | లుంగి | వాయువు | శుంఠ | సురలు | హుండి | తళుకు |
| పూలు | బూర | మూత | యూరప్ | రూపం | లూటీ | మావూరు | శూలం | సూది | హూనం | ళూ |
| పెరుగు | బెరడు | మెడ | పోరు | రెండు | లెంప | వెదురు | శె | సెలవు | హెలెన్ | ళె |
| పేరు | బేరం | మేడ | యే | రేగు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | యై | రైతు | లైను | వైరం | శైలి | సైకిలు | హైరానా | ళై |
| పొగరు | బొంగరు | మొసలి | యొుక | రొద | లొసుగు | వొ | శొంఠి | సొగసు | హొయలు | ళొ |
| పోరు | బోనం | మోట | యోగి | రోకలి | లోటు | పోవోయి | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌడరు | బౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పంది | బండ | మందం | యంత్రం | రంగు | లంక | వంద | శంఖం | సంత | హంస | తాళం |

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలో గుణింతాక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| పాప | మిరప | పీట | మునగ |
|  |  |  |  |
| దూడ | మెడ | మేక | పైరు |
|  |  |  |  |
| బొంగరం | దోమ | నౌక | గృహం |

ఉ) కింది బొమ్మలను చూడండి. సరియైన పేరును గుర్తించండి. దాని కింద గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | మందరం | మందరాం | మందారం | మాందరం |
|  | మమిడి | మామీడి | మామిడీ | మామిడి |
|  | బిరతీగ | బీరతీగ | బిరాతిగ | బిరతిగా |
|  | పావురం | పవురం | పావూరం | పావూరాం |
| 13 | పదముడు | పాదముడు | పదముడూ | పదమూడు |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఊ) కింది పదాలను చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటికి ' ◯ ' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| 1) | నేతలం | 6) | గౌరవము |
| 2) | మంచితనపు | 7) | పాటలందు |
| 3) | సాగిపోవు | 8) | మెలగుతాం |
| 4) | శాంతి | 9) | చతురులమై |
| 5) | చూపుతాం | 10) | మమత |

ఋ) గేయంలోని కింది పదాలను చదువండి. పలికినప్పుడు ఒకేలా అనిపించే (ప్రాస) పదాలను జతపరచండి, రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1) | బాలలం | పాటలందు | 1) ఉదా : నీతి - జాతి |
| 2) | నీతి | మెలగుతాం | 2) ________ |
| 3) | ఆటలందు | పాపలం | 3) ________ |
| 4) | చూపుతాం | జాతి | 4) ________ |
| 5) | మమత | కాంతి | 5) ________ |
| 6) | శాంతి | సమత | 6) ________ |

ఎ) కింది పదాలను చదువండి. వాటిని ఒక క్రమంలో రాస్తే గేయంలోని ఒక చరణం అవుతుంది. రాయండి.

| | | | |
|---|---|---|---|
| భావి | నీతి | నిర్మాతలం | ________ |
| జాతి | మార్గమున | నవ | ________ |
| గౌరవము | నడిచే | నేతలం | ________ |
| నిలిపే | భారత | | ________ |

## III సొంతంగా రాయడం

అ) కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
| క | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఆ) కింది బొమ్మలను చూడండి. పేర్లు రాయండి.



















SCERT TELANGANA


ఇ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలను రాయండి.

1)  మన దేశం ________

2)  మన జాతీయ పక్షి ________

3)  మన జాతీయ పుష్పం ________

4)  మన జాతీయ జంతువు ________

5)  మన జాతీయ ఫలం ________

6)  మన జాతీయ పతాకం ________

ఈ) కింది పట్టికలో గుణింత పదాలను రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ృ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

| ె | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

ఉ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) "ఆటలందు పాటలందు మేటితనం చూపుతాం" అని పాఠంలో ఉంది కదా! మరి మీరు ఏ విషయంలో గొప్పదనం ప్రదర్శిస్తారు?

2) జాతిగౌరవం ఎలా నిలుపుతారో రెండు వాక్యాలలో రాయండి.

## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మను చూడండి. వారు ఏం మాట్లాడుకొంటున్నారో ఊహించి సంభాషణలు చెప్పండి.




SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింద ఖాళీగా ఉన్న గళ్ళలో సరియైన గుణింతాక్షరాలు చేర్చి రాయండి.**

1) ఈ జంతువు అడవికి రాజు ☐ హం

2) దీని కూత అందరినీ మేలుకొలుపుతుంది ☐ డి

3) ఏనుగు ముఖంతో ఉండే దేవుడు ☐ నాయ ☐ డు

4) ఆకాశంలో ఉండే మామ ☐ ద ☐ మ

5) పంటలు పండే చోటు ☐ లం

**ఆ) ఇచ్చిన ఆధారాల సహాయంతో పట్టికలోని గుణింతాక్షరాల పదాలను రాయండి.**

| | | | |
|---|---|---|---|
| గు | డి | లే | ము |
| డు | లు | జై | ర |
| గొ | వు | ది | దూ |
| ఆ | గో | రు | నూ |

1) "గోమాత" అని పిలువబడే జంతువు. ____________

2) వేలు చివరన ఉండేది. ____________

3) జింకకు మరో పేరు. ____________

4) దగ్గర కానిది. ____________

5) ఒకటి ఉంటే "గోవు". ఒకటి కన్నా ఎక్కువ ఉంటే. ____________

6) "వంద"ను ఇలా కూడా అంటారు. ____________

7) వాన నుండి మనను కాపాడుకొనుటకు ఉపయోగించేది. ____________

8) దొంగలను ఉంచే చోటు. ____________

9) పత్తిని ఇలా అంటారు. ____________

10) ఒక గుణింతం గుర్తు పేరు - ఆలయం - ____________

SCERT TELANGANA

**ఇ) కింది పదాలలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించి ‘ ’ చుట్టండి.**

1) పావురం  చిలుక  కాకి  కోతి

2) బీరకాయ  తలకాయ  అనపకాయ  బెండకాయ

3) గులాబి  చామంతి  గోబి  బంతి

4) విమానం  పక్షి  తాబేలు  గాలిపటం

5) బావి  కొండ  చెరువు  నది

**ఈ) కింది పదాలలో చివరి అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి. (అంత్యాక్షరి)**

ఉదా: రాము,  మురుకు,  కు__________,  __________,

__________,  __________,  __________,  __________

**ఉ) కింద ఉన్న పదాలన్నీ నాలుగక్షరాల పదాలు. సూచనల ఆధారంగా మొదటి అక్షరం ‘ఆ’, చివరి అక్షరం ‘ము’ ఉండే విధంగా రాయండి.**

1) మొదలు  ఆ ____ ____ ము

2) రూపము  ఆ ____ ____ ము

3) నింగి  ఆ ____ ____ ము

4) సంతోషము  ఆ ____ ____ ము

5) ఒక తెలుగు నెల  ఆ ____ ____ ము

6) భోజనము  ఆ ____ ____ ము

7) కోపము  ఆ ____ ____ ము

8) గుడి  ఆ ____ ____ ము

9) ఒక తైలము  ఆ ____ ____ ము

10) సంపాదన  ఆ ____ ____ ము

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| క | ఖ | కలం - | శంఖం |
| గ | ఘ | గంట - | ఘంటం |
| చ | ఛ | చలం - | పింఛం |
| జ | ఝ | జలం - | ఝషం |
| ట | ఠ | కటకం - | కంఠం |
| డ | ఢ | డమరు - | ఢంకా |
| త | థ | తబల - | కథ |
| ద | ధ | దయ - | ధర |
| ప | ఫ | పలక - | ఫలం |
| బ | భ | బండ - | భజన |




### ఆ) పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడా చెప్పండి.

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.



SCERT TELANGANA

ఇ) కింది వాక్యాల్లో మహా ప్రాణాక్షరాలను గుర్తించి రాయండి.

1) సాధన వల్ల పనులను సులభంగా సాధిస్తాం. ( ______, ______ )

2) పాఠంలోని కథ చదివాను. ( ______, ______ )

3) ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాలు కురుస్తాయి. ( ______, ______ )

4) మాఘమాసంలో రథసప్తమి పండుగ వస్తుంది. ( ______, ______ )

5) భోజనం చేసిన తర్వాత ఒక ఫలం తింటే మంచిది. ( ______, ______ )

ఈ) కింది పట్టికలోని హ్రస్వ అక్షరాలను గుర్తించి, వాటికి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | కి | ను | ఆ | జా | బూ |
| పా | స | ఢ | ఐ | చీ | వ |
| హ | శ | ఈ | అ | ర | జ |
| ష | ఓ | మే | ఘ | ఊ | ఏ |
| ణ | తె | ఇ | ఫొ | ధ | మా |
| ళ | పు | ఠ | దూ | భ | ట |

## VII ప్రాజెక్టుపని

మీ తరగతి గదిలోని వస్తువులన్నిటి పేర్లను తెలుగులో తెలుసుకోండి. వాటి పేర్లలోని మొదటి అక్షరపు గుణింతపు గుర్తు ఆధారంగా కింది పట్టిక పూరించండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ |
|---|---|---|---|---|---|---|
| ఉదా: | తలుపు | | కిటికి | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| 1) గేయాన్ని రాగంతో పాడగలను. అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2) గుణింత పదాలు, వాక్యాలను చదువగలను. | ఔను / కాదు |
| 3) గుణింతాక్షరాలు, పదాలు, వాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 4) బొమ్మను చూసి సంభాషణలు ఊహించి చెప్పగలను. | ఔను / కాదు |
| 5) సూచనలు అర్థం చేసుకొని పదాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) అల్పప్రాణ, మహాప్రాణ, హ్రస్వ, దీర్ఘ అక్షరాలను గుర్తించగలను. | ఔను / కాదు |

## మంచి మాట

**అన్ని జాతుల, మతముల వారు అన్నదమ్ములవలె కలిసి మెలిసి ఉండాలి.**

SCERT TELANGANA